హర్షిత్ ఇనిస్టిట్యూట్
చుట్టుగుంట, ఏలూరు రోడ్, విజయవాడ-4. Cell : 9160419854, 9030450459 www.harshithinstitute.in
ఉచిత Online Exams కొరకు www.99vidya.com

## INDIAN POLITY

### రాష్ట్రాల ఏర్పాటు,పౌరసత్వం

**1) కేంద్ర ప్రభుత్వం ఇంతవరకు ఏ భాషకి ప్రాచీనభాష హోదాను ఇచ్చింది?**
1) తమిళం 2) సంస్కృతం
3) తెలుగు 4) పై అన్నింటికీ

**2) 1991 జనాభా లెక్కల ప్రకారం ఈ క్రిందివానిలో ఏ ఒక్క రాష్ట్రం మిగతా మూడు రాష్ట్రాల కంటే తక్కువ జనసాంద్రత కలిగి వుంది?**
1) సిక్కిం 2) నాగాలాండ్
3) మేఘాలయ 4) మణిపూర్

**3) 1956లో రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణకు వీలు కల్పించిన రాజ్యాంగ సవరణ?**
1) 4వ సవరణ 2) 7వ సవరణ
3) 8వ సవరణ 4) 11వ సవరణ

**4) 1950 తర్వాత భారతదేశములో ఏర్పడిన మొదటి రాష్ట్రము?**
1) మహారాష్ట్ర 2) ఆంధ్రప్రదేశ్
3) గుజరాత్ 4) కర్నాటక

**5) ఇటీవల ఏ రాష్ట్రము నాలుగు కొత్త జిల్లాలను ఏర్పరిచింది?**
1) ఉత్తరప్రదేశ్ 2) నాగాలాండ్
3) త్రిపుర 4) మేఘాలయ

**6) ఛత్తీస్‌ఘడ్ రాష్ట్ర ముఖ్య పట్టణం?**
1) రాయపూర్ 2) పానాజీ
3) పాట్నా 4) రాంచీ

**7) ఇండియాలో ఒక రాష్ట్రం యొక్క నామమాత్రపు కార్యనిర్వాహక అధినేత?**
1) ముఖ్యమంత్రి 2) గవర్నర్
3) స్పీకర్
4) హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి

**8) భారత రాజ్యాంగపు 36వ సవరణ ద్వారా రూపకల్పన చేయబడిన కొత్త రాష్ట్రము?**
1) సిక్కిం 2) గోవా
3) అరుణాచల్‌ప్రదేశ్ 4) త్రిపుర

**9) భారత రాజ్యాంగ సవరణ ద్వారా 1974వ సంవత్సరంలో అను బంధ రాష్ట్రముగా గుర్తింపబడి తరువాత 1975వ సంవత్సరంలో పూర్తిస్థాయి రాష్ట్రంగా గుర్తింపబడిన రాష్ట్రం ఏది?**
1) మిజోరాం 2) మణిపూర్
3) సిక్కిం 4)త్రిపుర

**10) భారత సమాఖ్యలో కొత్త రాష్ట్రం ఏర్పాటు చేయాలంటే కింది వాటిలో రాజ్యాంగంలోని ఏ షెడ్యూల్డును సవరించాలి?**
1) మొదటిది 2) రెండవది
3) మూడోది 4) ఐదవది

**11) కొత్త రాష్ట్రాల ఏర్పాటు, ప్రస్తుత రాష్ట్రాల సరిహద్దులలో మార్పులు చేసేది?**
1) భారత రాష్ట్రపతి
2) సంబంధిత రాష్ట్రం
3) పార్లమెంటు యొక్క చట్టం
4) సగంకన్నా తక్కువకాని రాష్ట్రశాసనసభల ఆమోదంతో పార్లమెంటు

**12) రాష్ట్రాల సరిహద్దును మార్పుచేసే అధికారం పార్లమెంటుకు ఏ విధంగా కలదు?**
1) రాష్ట్రాల సమ్మతితో
2) రాష్ట్రాల సమ్మతి లేకుండానే
3) విదేశీ దురాక్రమణ కారణంగా
4) రాష్ట్రాలు అప్పీలు చేసినప్పుడు

**13) 2000 సం॥లో ఏర్పడిన రాష్ట్రాలు?**
1) పాండిచ్చేరి, జార్కండు, ఉత్తరాంచల్
2) త్రిపుర, జార్కండ్, ఉత్తరాంచల్
3) నాగాలాండ్, ఉత్తరాంచల్, జార్కండ్
4) జార్కండ్, ఉత్తరాంచల్, చత్తీస్‌ఘడ్

**14) 1950 తర్వాత ఇండియాలో ఏర్పడిన తొలి రాష్ట్రం?**
1) ఆంధ్ర 2) గోవా
3) కేరళ 4) బీహార్

**15) ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన దినం?**
1) 1-10-1953 2) 1-11-1954
3) 1-12-1952 4) 1-1-1953

**16) విదర్భ వున్న రాష్ట్రం?**
1) మహారాష్ట్ర 2) కర్ణాటక
3) పంజాబ్ 4) ఉత్తరప్రదేశ్

**17) అస్సాం స్వతంత్ర రాష్ట్రంగా ఏర్పడింది ఎప్పుడు?**
1) 1905లో కర్జన్ బెంగాల్‌ను విభజించినప్పుడు
2) 1906లో మింటో కొత్త సంస్కరణల తీర్మానాన్ని ప్రకటించి నప్పుడు
3) 1911లో బెంగాల్ విభజన రద్దయినపుడు
4) 1919లో మాంటెగ్-చెమ్స్‌ఫర్డ్ సంస్కరణలు ప్రవేశపెట్టినప్పుడు

**18) హైదరాబాద్‌ను బహుభాషా రాష్ట్రంగా కొనసాగడాన్ని ఇష్టపడుతు న్నానని ప్రకటించిన భారత గవర్నర్ జనరల్ ఎవరు?**
1) అబ్దుల్‌కలాం ఆజాద్ 2) గోవింద వల్లభపంత్
3) సి. రాజగోపాలచారి 4) మౌంట్‌బాటన్

**19) ఆంధ్రప్రదేశ్ ఆవిర్భావ సమయంలో జాయింట్ సెలక్ట్ కమిటీ మొదట సూచించిన పేరు?**
1) ఆంధ్ర తెలంగాణ 2) తెలంగాణ ఆంధ్ర
3) విశాలాంధ్ర 4) ఇవేవీకావు

హర్షిత్ ఇనిస్టిట్యూట్

20) రాజ్యాంగం ప్రకారం నూతన రాష్ట్రం ఏర్పాటు చేయు విధం?
1) కనీస ఆధిక్యతతో చట్టం చేయడం
2) అందరి అంగీకారంతో చట్టం చేయడం
3) అధిక ఆధిక్యతతో చట్టం చేయడం
4) 2/3 ఆధిక్యతతో చట్టం చేయడం

21) భారతదేశంలో ఏదైనా భూభాగాన్ని వేరే దేశానికి క్రింది విధంగా కేటాయించవచ్చు?
1) చట్టము చేసి
2) రాజ్యాంగ సవరణ ద్వారా
3) రాష్ట్రపతి అనుమతితో
4) సుప్రీంకోర్టు తీర్పు ద్వారా

22) భారతదేశంలోని ఏదైనా రాష్ట్రం యొక్క పేరు క్రింది విధంగా మార్చవచ్చు?
1) రాష్ట్ర ప్రకటన ద్వారా 2) రాష్ట్రపతి ప్రకటన చేత
3) చట్టము ద్వారా 4) అన్ని రాష్ట్రాల ఆమోదం చేత

23) భారత రాజ్యాంగంలో ఇండియాకున్న మరో పేరు?
1) హిందుస్థాన్ 2) భారతవర్ష
3) భారతభూమి 4) భారత్

24) భారత రాజ్యాంగం గుర్తించిన ప్రాంతీయ భాషల సంఖ్య?
1) 19 2) 20 3) 21 4) 22

25) భారత రాజ్యాంగం అమలుల్లోకి వచ్చిన తరువాత ఏర్పాటైన తొలి కొత్త రాష్ట్రం ఏది?
1) కేరళ 2) త్రిపుర
3) గుజరాత్ 4) ఆంధ్ర

26) భాషా ప్రాతిపదిక మీద రాష్ట్రాల ఏర్పాటును వ్యతిరేకించిన కమిటీ?
1) జె.వి.పి. కమిటీ 2) ఎస్.ఆర్.సి. కమిటీ
3) ఎస్.కె. థార్ కమిటీ 4) ఫజల్ ఆలీ కమిటీ

27) జోనల్ కౌన్సిల్ అధ్యక్షుడు?
1) కేంద్ర ఆర్థిక మంత్రి
2) ప్రధానమంత్రి
3) కేంద్ర గృహమంత్రి
4) విదేశాంగ వ్యవహారాల మంత్రి

28) గుజరాత్ యొక్క సాంప్రదాయక పేరు ?
1) కళింగ 2) సౌరాష్ట్ర
3) కొంకణ్ 4) గులిస్తాన్

29) గోవాని బీజాపూర్ నుండి పోర్చుగీస్‌లు వశపరచుకున్న సంవత్సరము?
1) 1515 2) 1510 3) 1610 4) 1710

30) ఏ భారతదేశ భాషలు ద్రావిడ కుటుంబానికి చెందినవి?
1) ఉత్తర భారత భాషలు
2) దక్షిణ భారత భాషలు
3) పశ్చిమ భారత భాషలు
4) తూర్పు భారత భాషలు

31) అధికారభాషను గూర్చి భారత రాజ్యాంగములోని ఏఏ ప్రకరణలు వివరిస్తాయి?
1) 352-360 ప్రకరణలు
2) 361-367 ప్రకరణలు
3) 368-381 ప్రకరణలు
4) 343-351 ప్రకరణలు

32) ఈశాన్య మండలంలో చేర్చబడిన రాష్ట్రాల సంఖ్య?
1) 12 2) 8 3) 6 4) 7

33) సిక్కిం రాష్ట్రము?
1) భారతదేశంలో ఒక సహచరిత రాష్ట్రము
2) భారత భూభాగంలో భాగము
3) భారత యూనియన్‌లోని 21వ రాష్ట్రము
4) పైవన్నీ

34) భారతదేశంలో అతిచిన్న కేంద్రపాలిత ప్రాంతాలు?
1) చండీఘర్
2) అండమాన్ మరియు నికోబార్ ద్వీపాలు
3) లక్షద్వీపాలు
4) దాద్రానగర్ హవేలీ

35) నూతన రాష్ట్రాల ఏర్పాటు లేదా ప్రస్తుతం వున్న రాష్ట్రాల సరిహద్దులు మార్పు అధికారం ఎవరికి వుంటుంది?
1) రాష్ట్రపతి 2) పార్లమెంటు
3) ఎన్నికల సంఘం 4) పైవేవి కావు

36) భారత పౌరసత్వం కోసం కోరేముందు ఒక వ్యక్తి కనీసం దేశంలో నివసించి వుండవలసిన కాలం?
1) మూడు సంవత్సరాలు 2) అయిదు సంవత్సరాలు
3) ఏడు సంవత్సరాలు 4) పది సంవత్సరాలు

37) ఏ భారత రాజ్యాంగ సవరణ చట్టం ప్రకారం 8వ షెడ్యూల్లోని మరో 4 భాషలు కలిపి మొత్తం 22 భాషలుగా చేయడం జరిగింది?
1) 93వ రాజ్యాంగ సవరణ చట్టం
2) 92వ రాజ్యాంగ సవరణ చట్టం
3) 91వ రాజ్యాంగ సవరణ చట్టం
4) 90వ రాజ్యాంగ సవరణ చట్టం

38) క్రింది వానిలో దేనిని భారతదేశం ఫ్రాన్స్ నుండి పొందింది?
1) యానాం 2) మహె
3) కరైకల్ 4) పైవన్నీ

39) క్రొత్త రాష్ట్రం ఏర్పాటు చేయాలంటే రాజ్యాంగంలోని ఎన్నవ షెడ్యూల్‌ని సవరించాలి?
1) 5వ 2) 2వ 3) 1వ 4) 3వ

40) లక్షద్వీప్, మినికాయ్ మరియు అమ్మిదివి ద్వీపాల పేరును పార్లమెంట్ యాక్టు ద్వారా లక్షద్వీప్‌గా ఏ సంవత్సరంలో మార్చారు?
1) 1970 2) 1973 3) 1972 4) 1971

41) భారతదేశపు 25వ రాష్ట్రంగా ఏ కేంద్రపాలిత ప్రాంతం అవతరించింది?
1) సిక్కిం 2) గోవా
3) మిజోరాం 4) అరుణాచల్‌ప్రదేశ్

42) రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చట్టం 1956 ప్రకారం భారతదేశాన్ని ఎన్ని జోన్‌లుగా విభజించవచ్చు?
1) 4 2) 5 3) 6 4) 8

43) భారతదేశములో భాషా ప్రాతిపదికన ఏర్పాటైన మొట్టమొదటి రాష్ట్రము క్రింది వానిలో ఏది?

1) ఆంధ్రప్రదేశ్ 2) తమిళనాడు

3) గుజరాత్ 4) జార్ఖండ్

44) క్రింది వానిలో దేని కారణంగా భారత పౌరసత్వం పొందటానికి సాధ్యం కాదు?

1) పుట్టుక 2) అనువంశకత

3) రిజిస్ట్రేషన్ 4) ఆస్తి

45) అందరికీ ఒకే విధంగా వర్తించే పౌర సంహిత అంటే?

1) ఆచారంగా భావించే న్యాయాన్ని రద్దు చేయటం

2) న్యాయ విధానాన్ని పరివ్యాప్తం చేయటం

3) న్యాయం ముందు సమానత్వం

4) అన్ని మత వర్గాలకు ఏక రూపంగా వర్తించే కుటుంబ న్యాయం

46) పౌరసత్వం అనే భావనను ఎక్కడ నుండి గ్రహించారు?

1) గ్రీస్ 2) ఫ్రాన్స్

3) ఆస్ట్రేలియా 4) బ్రిటన్

47) భారత సంతతికి చెంది వుండి విదేశాలలో నివసించే వారి గురించి వివరించే ప్రకరణ?

1) 7 2) 10 3) 8 4)9

48) ఈ క్రింది వానిలో సరైనది ఏది?

1) ప్రవాస భారతీయ దివస్ జనవరి 9న జరుపుతారు

2) 2014లో ఈ సదస్సు న్యూ ఢిల్లీలో జరిగినది

3) ఎంగేజింగ్ ఇండియన్ డయాస్పోరా - ది ఇండియన్ గ్రోత్ స్టోరీ అనేది ఈ సదస్సు ముఖ్య ఇతివృత్తం

4) పైవన్నియు సరైనవి

49) ఈ క్రిందివారిలో ఎవరికి ఇండియన్ పాస్‌పోర్టు ఉంటుంది?

1) ఎన్ఆర్ఐలు 2) పి.ఐ.ఓలు

3) ఓసిఐలు 4) పై అందరికి

50) ఈ మధ్యనే వివాదం అయిన పౌరసత్వ పద్ధతి?

1) సరోగసి 2) జెస్ సంగైనీస్

3) జెస్ సోలీ 4) పైవేవీ కాదు

## రాష్ట్రాల ఏర్పాటు, పౌరసత్వర - KEY

| | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1) 4 | 2) 1 | 3) 2 | 4) 2 | 5) 1 | 6) 1 | 7) 2 | 8) 1 | 9) 3 | 10) 1 | 11) 3 | 12) 2 | 13) 4 |
| 14) 1 | 15) 1 | 16) 1 | 17) 3 | 18) 3 | 19) 3 | 20) 1 | 21) 2 | 22) 3 | 23) 4 | 24) 4 | 25) 4 | 26) 3 |
| 27) 3 | 28) 2 | 29) 2 | 30) 2 | 31) 4 | 32) 2 | 33) 2 | 34) 3 | 35) 2 | 36) 3 | 37) 2 | 38) 4 | 39) 3 |
| 40) 2 | 41) 2 | 42) 2 | 43) 1 | 44) 4 | 45) 4 | 46) 4 | 47) 3 | 48) 4 | 49) 1 | 50) 1 | | |